# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 306 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.26.02.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# రైతుల చెమటను దోచుకున్న దళారీలు

## చర్యలకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 25**

ములుగు జిల్లాలోని వెంకటాపురం, వాజేడు మండలాల్లో నకిలీ మొక్కజొన్న విత్తనాలు సరఫరా చేసి వేలాది ఎకరాల పంటను నాశనం చేసిన దళారీలు గోడవర్తి నరసింహ మూర్తి, ముడుంబా శ్రీనివాస్ పై ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. రైతుల మోసపూరిత పరిస్థితిని సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు సూచనలు ఇచ్చారు. దీనిపై పిడి యాక్ట్ నమోదు చేసి, నిందితులను సెంట్రల్ జైలుకు తరలించాలన్న వ్యవసాయ మంత్రిగారి హామీ పట్ల రైతాంగంలో హర్షం వ్యక్తమవుతోంది.

నకిలీ విత్తనాల తాకిడి – నిండా మునిగిన రైతులు

ఈ దళారీలు నకిలీ విత్తనాలు, పురుగు మందులు సరఫరా చేసి, 4,000 ఎకరాలకు పైగా పంటను నాశనం చేశారు. కోట్ల రూపాయల విలువైన పెట్టుబడులు రైతులకు నష్టమయ్యాయి. రాజకీయ పలుకుబడి ఆధారంగా అధికారులను బ్లాక్‌మెయిల్ చేస్తూ, "మా కులం, మా బంధువు" అంటూ బెదిరింపులకు దిగారు. వారి వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయి, అప్పుల ఊబిలో కూరుకుపోయారు.

బి ఆర్ ఎస్ దళారీలు – రైతు ద్రోహులుగా మారిన మోసగాళ్లు

గతంలో బి ఆర్ ఎస్ పార్టీ కు చెందిన గోడవర్తి నరసింహ మూర్తి, ముడుంబా శ్రీనివాస్ లు, తమ రాజకీయ పరిచయాలను ఉపయోగించుకుని వ్యవసాయ రంగాన్ని వంచించేందుకు యత్నించారు. తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి, వీరు అతనిని కలిసేందుకు అనేక మార్లు ప్రయత్నించినా, తుమ్మల వారిని అవమానించి బయటకు పంపించారు. ఆయనకు ఈ ఇద్దరి మోసాలపై ముందుగానే ఇంటెలిజెన్స్ ద్వారా సమాచారం అందింది.

రైతుల రక్షణకు ప్రభుత్వం – దళారీలకు బుద్ధి చెప్పాల్సిన సమయం

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందనే సంకేతాలను స్పష్టంగా ఇచ్చింది. "రైతు సంక్షేమమే మా ధ్యేయం" అనే నినాదంతో, నకిలీ విత్తనాల ముఠాలపై ఉక్కుపాదం మోపాలని రైతాంగం కోరుతోంది. తుమ్మల హామీకి మద్దతుగా రైతులు పెద్దఎత్తున నినాదాలు చేస్తున్నారు.

తెలంగాణలో రైతుల దోపిడీకి ఇక అంతం!

రైతు ద్రోహులకు ఎటువంటి రాజ్యాధికారం ఉండదని, నకిలీ విత్తనాల దళారులను జైల్లో పెట్టే వరకు ప్రభుత్వం వెనక్కి తగ్గదని తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించడం రైతులకు అండగా నిలిచింది. రైతుల చెమటను దోచుకున్న ఏ దళారికైనా ఇక పాపపండే సమయం దగ్గరపడిందని రైతులు నమ్ముతున్నారు.

ప్రభుత్వం పట్టుదల – ప్రజా పాలనలో న్యాయం

ఈ కేసు ద్వారా ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి, వ్యవసాయ రంగంలో నకిలీ విత్తనాల ముఠాలను అంతమొందించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. తెలంగాణ రైతాంగం గళం వినిపిస్తూ, ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను గమనిస్తూ, తమ హక్కులను రక్షించుకోవాలనే జాగ్రత్తలో ఉంది.

తెలంగాణ భూమి బంగారం రైతు కష్టానికి వంగరం! దోచుకున్న దళారీలు జైలుకు న్యాయం జరుగుతుంది రైతులకు!

## ఏపీ ముఖ్యమంత్రిని కలిసిన విహెచ్ హనుమంతరావు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 25**

విజయవాడలో సీఎం చంద్రబాబును కలిసిన కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ హనుమంతరావు.

## నేడు అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 25**

ఆంధ్రప్రదేశ్ నేడు రాష్ట్ర శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఉండనుంది. చివర్లో పీఎం చంద్రబాబు సమాధానమిస్తారు. కాగా మార్చి 3 నుంచి ప్రతిరోజూ ఖచ్చితంగా గంటపాటు ప్రశ్నోత్తరాలు నిర్వహించాలని శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ (బిఎసి) నిర్ణయించింది. ఇక 3, 4, 5 తేదీల్లో బడ్జెట్ పై సాధారణ చర్చ ఉంటుంది. 5న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానమిస్తారు.

## రూ.78వేలు సబ్సిడీ.. 'సూర్యఘర్' అమలుకు ఏపీ అనుమతి ?!

## ఎస్సీ ఎస్టీలకు కు సబ్సిడీ!



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 25**

ఆంధ్రా కేంద్రం ప్రారంభించిన పీఎం సూర్యఘర్ పథకాన్ని ఏపీలో అమలుకు పరిపాలనా అనుమతులిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. రాష్ట్రంలో 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిస్కంలను ఆదేశించింది. 3కి.వా ఉత్పత్తి యూనిట్ ఏర్పాటుకు రూ. 1.45లక్షల ఖర్చయితే అందులో కేంద్రం రూ. 78వేలు సబ్సిడీ ఇస్తుంది. మిగిలిన మొత్తాన్ని రుణంగా సమకూరుస్తుంది. భారతీయ జనతా పార్టీ డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ అమలాపురం :533201

## ఈరోజు సాయంత్రం 5 గంటలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జనసేన శాసనసభాపక్ష సమావేశం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 25**

జనసేన కేంద్ర కార్యాలయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పవన్ భేటీబి బడ్జెట్ పై అవగాహన, అసెంబ్లీలో ఎలా వ్యవహరించాలి, బడ్జెట్ పై ఎలా చర్చించాలి అనే అంశాలపై దిశా నిర్దేశం చేయనున్న పవన్ కళ్యాణ్

## తమిళనాడులో హిందీ బోర్డులు మాయం !

హైదరాబాద్ : తమిళనాడు రాష్ట్రంలో హిందీ వ్యతిరేకత రోజురోజుకు విస్తరిస్తుంది. రాష్ట్రంలో డీఎంకే శ్రేణులు కేంద్ర నూతన విద్యావిధానం..త్రిభాష విధానం పట్ల తమ అసహనాన్ని వ్యక్తం చేస్తు ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో కొందరు కేంద్ర ప్రభుత్వ సంస్థల బోర్డుల మీద హిందీ పేర్లను చెరిపేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోసల్ మీడియాల్ హాట్ టాపిక్ గా మారాయి. తమిళనాడు ప్రభుత్వం కొత్త విద్యా విధానాన్ని ఆమోదించాలనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని నిరసిస్తూ తమిళనాడులోని తెన్కాసి జిల్లాలోని రెండు రైల్వే స్టేషన్లు, బీఎస్ఎన్ఎల్, పోస్టాఫీసులలో త్రిభాషా నేమ్ బోర్డులపై ఉన్న హిందీ అక్షరాలను డీఎంకే కార్యకర్తలు ధ్వంసం చేశారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఆదేశాల మేరకు ప్రయాగరాజ్ లో కుంభమేళా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నారాయణ



ప్రయోగరాజ్/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 25 2027లో ఆంధ్రప్రదేశ్ లో జరిగే గోదావరి పుష్కరాల ఏర్పాట్ల కోసం ప్రభుత్వం కుంభమేళా ఏర్పాట్లను అధ్యయనం చేస్తోంది. మంత్రి నారాయణ గ మున్సిపల్ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ సంపత్ కుమార్, రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ లతో కలిసి రెండు రోజుల పర్యటన కోసం ప్రయాగ్ రాజ్ వెళ్లారు. ప్రయాగ్ రాజ్ చేరుకున్న బృందాన్ని కుంభమేళా ఆఫీసర్ విజయ్ కిరణ్ ఆనంద్ స్వాగతం పలికారు. కుంభమేళా విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా బృందానికి వివరించారు. భక్తుల రద్దీ నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై అధ్యయనం చేశారు. మహా కుంభమేళా అథారిటీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాట్లను పరిశీలించి, భద్రతా చర్యలపై పోలీసు అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సాయంత్రం ఘాట్ల వద్ద జరిగిన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, భక్తుల సౌకర్యాల కోసం తీసుకున్న చర్యలను తనిఖీ చేశారు.




# టి జి యస్ ఆర్ టి సి బస్సులు ఏడుపాయలకు మరియు కొప్పోలుకు నడుపబడును





నివాస్ న్యూస్ నారాయణఖేడ్ ప్రతినిధి ఫిబ్రవరి 26..

రేపు అనగా 26. 02.25 నుండి28.02.25 వరకు మహాశివరాత్రి సందర్భంగా నారాయణఖేడ్ నుండి ఏడుపాయల మరియు కొప్పోలు జాతరకు, టి జి యస్, ఆర్టీసీ నారాయణఖేడ్ డిపో నుండి 31 ప్రత్యేక బస్సులను. నారాయణఖేడ్, నుండినడుపుతున్నట్లు డిపో మేనేజర్ మల్లేష్ అయ్యా తెలిపారు. పెద్ద శంకరంపేట నుండి భోడ్మట్ పలి, నుండి నడుపబడుచున్నవి,కావున ప్రయాణికులు ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకోగలరని కోరుచున్నాము.

ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు, సూపర్డెంట్ నందులాల్,వెల్ఫేర్ కమిటీ మెంబర్స్,బీరయ్య యాదవ్, జీ సంగీత,మరియు డిపో సూపర్వైజర్లు కంట్రోలర్స్ ఏడీసీలు తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ సిటీ వెంచర్ల.బ్రోచర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే



నివాస్.న్యూస్ ప్రతినిధి హైదరాబాద్

సంగబండ వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణ రెడ్డి సిద్ధివినాయక ప్రాపర్టీ డెవలపర్స్ ఆధ్వర్యంలో స్వర్ణగిరి టౌన్ షిప్ మరియు స్టార్ సిటీ వెంచర్ల బ్రోచర్లను విడుదల చేసిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా వాకిటి శ్రీహరి సినీనటులు హెబ్బ పటేల్ మరియు జెత్మలని . ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ ముఖ్యనాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన రాజంపేట తెలుగుదేశం పార్టీ యువనాయకుడు పసుపులేటి పవన్ కుమార్



ఉమ్మడి అన్నమయ్య జిల్లా నివాస్ న్యూస్ పరమేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని రాజంపేటతెలుగుదేశం పార్టీ యువనాయకుడు పసుపులేటి పవన్ కుమార్ ఆకాంక్షించారు. శివం అంటే చైతన్యమని, శివుడి నుంచే యోగ సంప్రదాయం వచ్చిందని తరతరాల విస్వాశమని ఆయన గుర్తు చేశారు. శివుడు లింగాకారంలో ఉద్భవించిన రోజు శివరాత్రి అని తెలిపారు. శివతత్వం అనుసరణీయమన్నారు. అభిషేకప్రి యుడైన శివుడు ఆది దేవుడని, కోరిన వరాలిచ్చే బోళాశంకరుడన్నారునియోజక వర్గమంతా భక్తుల హర హర మహాదేవ ఘోషలతో మారుమ్రోగాలని ఆయన ఆకాంక్షించారు.శివరాత్రి ఉపవాస పూజలను భక్తి ప్రవత్తులుతో నిర్వహిస్తున్న భక్తులుకు, ప్రజలకు భోళా శంకరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ప్రజలకు సుఖ సంతోషాలును, భోగ భోగ్యాలను,శాంతిని ప్రసాదించాలని ప్రార్థిస్తూ ఈ సందర్భంగా రాజంపేట నియోజక వర్గ ప్రజలకు పసుపులేటి పవన్ కుమార్ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు

# మెరుపు సమ్మెకు సిద్ధమైన 1962 సిబ్బంది

## నిలిచిపోనున్న 1962 పశు సంచార వాహన సేవలు


నివాస్.న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా.కొన్ని నెలలుగా వేతనాలు అందక 1962 సిబ్బంది వెతలు దిన దిన గండంగా కుటుంబ పోషణ -1962 సిబ్బంది పై కరుణ చూపని ప్రజా ప్రభుత్వం నారాయణపేట జిల్లా: వారు మూగజీవాల సేవలో ముందుంటారు కానీ వారు అందిస్తున్న సేవలపై ప్రభుత్వం మాత్రం శీతకన్ను చూపిస్తుందని 1962 సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 1962 పశు సంచార వాహన సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో మూగజీవాల ప్రాణాలు నిలుపుతున్న సిబ్బందికి మాత్రం చాలి చాలని జీతాలతో అది కూడా ఎప్పుడు వస్తుందో తెలియక అర్ధాకలి తో అలమటిస్తున్నారు. ప్రభుత్వం సిబ్బంది జీతాల నిధులను విడుదల చేయక పోవడంతో కుటుంబ పోషణ రోజు రోజుకు భారంగా మారుతుందని సిబ్బంది వాపోతున్నారు. ప్రజా ప్రభుత్వం లోనైనా తమ బతుకులు మారుతాయని ఆశలు పెట్టుకున్న సిబ్బందికి నిరాశే మిగిలింది. ఇక చేసేది ఏమీ లేక సిబ్బంది సమ్మె సైరన్ మోగించారు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా సేవలు అందిస్తున్న సుమారు 100 వాహనాల సేవలు నిలిచిపోను న్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజక వర్గానికీ ఒక వాహనం చొప్పున 100 వాహనాలు సేవలు అందిస్తున్నాయి. 1962 పశు సంచార వాహన సేవల్లో పశు వైద్యులు పారామెడిక్, సహాయకులు, డ్రైవర్ లు సేవలు అందిస్తుండగా సిబ్బందికి గత కొన్ని నెలలుగా వేతనాలు లేక ఆర్థిక భారంతో కొట్టుమిట్టాడుతు న్నారు. క్షేత్రస్థాయిలో మూగ జీవాలకు సేవలు అందిస్తున్న ప్రజల నుండి



అభినందనలు తప్ప ప్రభుత్వం నుండి నిధులు అందక సిబ్బంది వేతనాలు మాత్రం అందడం లేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందిం చి 1962 మూగజీవాల సేవల ను పటిష్టంగా అమలుపరిచి క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసి సిబ్బందిని ఆదుకోవాలని కోరారు. గతంలోమెరుపు సమ్మె కు పిలుపునివ్వడం తో ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని ప్రజా ప్రభుత్వం మీద నమ్మకంతో సిబ్బంది కుటుంబ పోషణ భారం అవుతున్న సేవలు మాత్రం నిబద్ధతతో చేస్తున్నామని ప్రభుత్వం స్పందించి తక్షణమే నిధులను విడుదల చేయాలని లేదంటే సమ్మెకు దిగుతామని ఉద్యోగులు హెచ్చరించారు.

# పంప్ హౌస్ నుంచి నీటి విడుదల






నివాస్ న్యూస్.ప్రతినిధి

నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం.జూరాల ప్రాజెక్టు కు క్రింద ఉన్న రైతుల పాటపొలాలకు త్రాగే నీరు అవసరాల నిమిత్తం తెలంగాణ కు ఎగువన ఉన్న నారాయణపూర్ డ్యామ్ నుండి నీటిని విడుదల చేయాలని కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి కు స్వయంగా మన గౌరవ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో విన్నవించడం జరిగింది అందుకు గాను వెంటనే స్పందించిన కర్ణాటక ప్రభుత్వం జూరాలకు నీటిని విడుదల చేయడం జరిగింది అందులో భాగంగా మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు ఎమ్మెల్యే.వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు చిన్నగోప్లాపూర్ పంప్ హౌస్‌లో 650 క్యూసెక్కుల సామర్థ్యంతో ఒక పంపు ఆన్ చేసి అందులో 250 క్యూసెక్కులు భూత్పూర్ రిజర్వాయర్‌కు, మిగిలిన 400 క్యూసెక్కులను ఖానాపూర్ పంప్ హౌస్‌లోని ఒక పంపు సహాయంతో సంగంబండ రిజర్వాయర్‌కు మళ్లించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి. గణేష్ కుమార్, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీపీ లు చంద్రకాంత్ గౌడ్, గడ్డం పల్లి హన్మంతు, కోళ్ల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయికోడ్ ఆనంద్, కట్ట సురేష్, కావలి శ్రీహరి ,కావలి తాయప్ప, శాలం ,వాకిటి శ్యామ్, మరియు గ్రామస్తులు, రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్






పటాన్ చేరు: ఫిబ్రవరి 25 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ మహాదేవుని ఆలయంలో నిర్వహించే వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల పోస్టర్ ను మంగళవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో స్థానిక శాసనసభ్యులకు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలోని ప్రధాన శివాలయాలలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో శివరాత్రి పర్వదినాన్ని నిర్వహించుకోవాలని కోరారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు కొమరగూడెం వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు, శివ స్వాములు పాల్గొన్నారు

# మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు





నివాస్ న్యూస్ ప్రతినిధి తేదీ: 25-02-205 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధి లో మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లో అశోక్ కుమార్ శేట్కర్ కాంప్లెక్స్ లో ఈరోజు బిగ్ టీవీ మరియు నేత్రం ఐ మహాన్వి కంటి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంప్ నీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెడికల్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని మరియు ఎలాంటి పరిస్థితుల్లో అయినా మన ఆరోగ్యం పై దృష్టి పెట్టడం మంచిదని ప్రజలకు చెప్పడం జరిగినది, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు హాస్పిటల్ యాజమాన్యం బృందం,వైద్యులు,మరియు వారి సిబ్బందులు మరియు తహేర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, హన్మ0డ్లు మాజీ కౌన్సిలర్, శంకర్ ముదిరాజ్,మారుతి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో పటాన్చేరు లో ఫ్రీ చికెన్ మేళా

**-పౌల్ట్రీ పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాలి**

**-అపోహలు, భయాలు తొలగించేందుకు కృషి**

**-ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్ చేరు: ఫిబ్రవరి 25 (నివాస్ న్యూస్ ప్రతినిధి) ప్రజలలో చికెన్ తినడంపై అపోహలు భయాలు తొలగించేందుకు పౌల్ట్రీ పరిశ్రమపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న చిరు వ్యాపారులను ఆదుకునేందుకు అతి త్వరలో పటాన్చెరు నియోజకవర్గంలో చికెన్ మేళా ఏర్పాటు చేసి ఉచితంగా చికెన్ వంటకాలు, గుడ్లు పంపిణీ చేయనున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని చికెన్ వ్యాపారులతో ఆయన సమావేశమయ్యారు. బర్డ్ ఫ్లూ సమస్య మూలంగా నెల రోజులుగా కొనుగోళ్ళు లేక తీవ్రంగా నష్టపోతున్నామని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి రోజు నష్టాలను ఎదుర్కొంటూ జీతాలు చెల్లించలేక నరకయాతన అనుభవిస్తున్నామని వాపోయారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ పటాన్చెరు నియోజకవర్గంలో బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని ప్రజలు ఏటువంటి భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు. కేసులు నమోదు కాని ప్రాంతంలో నిర్భయంగా చికెన్ ఉత్పత్తులు తినవచ్చని అన్నారు. ఈనెల 27వ తేదిన పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గం వ్యాప్తంగా చికెన్ ఉత్పత్తులతో చికెన్ మేళా ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం పౌల్ట్రీ పరిశ్రమను ఆదుకునేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

# అప్రమత్తతోనే సైబర్ నేరాలను అరికట్టవచ్చు



నివాస్ న్యూస్ ప్రతినిధి

దౌల్తాబాద్ : సైబర్ నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు.మంగళవారం దౌల్తాబాద్ మండలం మహమ్మద్ షాపూర్ గ్రామంలో సైబర్ నేరాల పట్ల అవగాహన, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలు వాడకం, మహిళల రక్షణ, షీ టీమ్స్ పనితీరు వంటి అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు.మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. యువత చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిసకావద్దన్నారు. డ్రగ్స్,గంజాయి ఇతర మత్తు పదార్థాల అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

దౌల్తాబాద్ : ప్రభుత్వ పాఠశాలలు,గురుకులలో మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని శేరిపల్లి బందారం మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల, కళాశాల అంగన్ వాడి కేంద్రాలను సందర్శించారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులతో మాట్లాడారు.వార్షిక పరీక్షలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహజంగానే పరీక్షలు అంటే భయం ఉంటుందని అనవసర భయాందోళనకు గురికాకుండా ప్రశాంతంగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. క్రమ పద్ధతిలో చదువుకొని మంచి మార్కులు సాధించాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు. పదవ తరగతిలో వందశాతం సాధించే విధంగా విద్యార్థిలను సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు. పాఠశాల తరగతి గదుల నిర్వహణ, వంట సామాగ్రి, భోజన వసతుల ఏర్పాటు, నీటి సరఫరాను పరిశీలించారు. భోజనంలో గుడ్లు, క్యారెట్, బీట్రూట్, వంటివి తప్పనిసరిగా అందించాలని సూచించారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.అనంతరం బందారం అంగన్వాడి కేంద్రంలో సందర్శించి పలు సూచనలు చేశారు.చిన్నారులకు, గర్భిణీ బాలింత మహిళకు నాణ్యమైన పోషకాహారం మెనూ ప్రకారం అందించాలన్నారు.

# "కళామతల్లి సేవలో పునీతమైన వారి జీవితాల్లో అనునిత్యం వెలుగులు విరజిమ్ముతాయి":బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్.కొమరగిరి సుహాసిని ఆనంద్!

## "డాక్టర్.కంచర్లకు"కళామిత్ర"బిరుదు ప్రధానం ప్రశంసనీయం"



గాజువాక,నివాస్ న్యూస్ ఫిబ్రవరి 25

కళామతల్లి సేవలో పునీతమైన ప్రతీ ఒక్కరు ఆమె సిగలో కుసుమం వలే ప్రకాశించడమే కాకుండా వారి జీవితాల్లో నిత్యం వెన్నెల వెలుగులు విరజిమ్ముతాయని భారతీయ జనతా పార్టీ(బీజేపీ)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్.కొమరగిరి సుహాసిని ఆనంద్ అన్నారు,మహా విశాఖ నగరం నడిబొడ్డున ఉన్న ద్వారకా నగర్లో గల పౌర గ్రంథాలయంలో ఘంటసాల స్పోర్ట్స్/ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంగీత సామ్రాట్,అమర గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు మాస్టరు 51వ వర్ధంతిని పురస్కరించుకుని ఘంటసాల స్వర నీరాజనం శీర్షికన సినీ సంగీత విభావరిని ఏర్పాటు చేయడం జరిగింది,ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రముఖ సినీ నిర్మాత,ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత,ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ అధిపతి,ప్రముఖ సంఘసంస్కర్త డాక్టర్.కంచర్ల అచ్యుత రావు వివిధ సేవా రంగాలకు అందిస్తున్న వినూత్నమైన సేవలను గుర్తించిన"ఘంటసాల స్పోర్ట్స్ / కల్చరల్ అసోసియేషన్"వారి ప్రతిష్టాత్మకమైన"కళా మిత్ర"బిరుదును అపార సంగీత సరస్వతీ డాక్టర్.కొమరగిరి సుహాసిని ఆనంద్ అమృత హస్తాల మీదుగా దుశ్శాలువ జ్ఞాపిక కిరీటం గజమాలలతో ఘనంగా సత్కరించి బిరుదును ప్రదానం చేయడం జరిగింది,అనంతరం జరిగిన సమావేశంలో సినీ గాయనీ గాయకులు,సంగీతాభిమానులు, కళాభిమానులు, కళాపోషకులను ఉద్దేశించి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్.సుహాసిని ఆనంద్ మాట్లాడుతూ తన జీవితాన్ని కళామతల్లి సేవకు అంకితం చేసిన డాక్టర్.కంచర్ల అచ్యుత రావుకు"కళామిత్ర"బిరుదును ప్రధానం చేయడం ప్రశంసణీయమని సభికుల హర్షధ్వానాలు కేరింతలు నడుమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు,పురస్కార గ్రహీత డాక్టర్.కంచర్ల అచ్యుత రావు మాట్లాడుతూ కళా,సాంస్కృతిక రంగాల అభివృద్ధికి నా ఊపిరి ఉన్నంత వరకు అనిర్వచనీయమైన రీతిలో విస్తృష్టమైన సేవలను అందజేయడం జరుగుతుందని సభికుల హర్షధ్వానాల మధ్య వినమ్రపూర్వకంగా తెలియజేశారు,ఈ సందర్భంగా నిర్వహించిన సినీ సంగీత విభావరిలో బంగార్రాజు,జీకే రాధ సంయుక్తంగా ఆలపించిన కోటలోన మొనగాడా.,విశ్వ ప్రసాద్,కోమలి జంటగా ఆలపించిన అందాల రాణివే.,డీసీఏ నాయుడు,సీవీ రాజేశ్వరి సంయుక్తంగా ఆలపించిన మాధవా మాధవా.,వీరేంద్ర,సాత్విక జంటగా ఆలపించిన నీలో నేనై.,రమేష్,సుజాత మృదుమధురంగా ఆలపించిన లే లే లే నారాజా లేలే నారాజ.,ఎమ్మెస్ మాధవ్,రాధ సంయుక్తంగా ఆలపించిన ఈవేళ నాలో.,ఎంతో మృదుమధుర ఆలపించిన గీతాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి,హై కోర్టు సీనియర్ న్యాయవాది,అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ఎన్కే మహంతి అధ్యక్షత వహించిన ఈ మహత్తరమైన వేడుకలో''ఘంటసాల స్మారక కళా పీఠం''వ్యవస్థాపక అధ్యక్షులు గ్రంధి విష్ణుమూర్తి,విశ్రాంత బ్యాంకు అధికారి కొణతాల సత్యనారాయణ,ప్రముఖ దంత వైద్యులు డాక్టర్.రమేష్,ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఫణిస్వామి,ప్రముఖ గాయనీ గాయకులు,సంగీతాభిమానులు,కళాభిమానులు,కళాపోషకులు,సంగీత ప్రియులు,అసోసియేషన్ ప్రతినిధులు,సభ్యులు,తదితరులు అధిక సంఖ్యలో హాజరైనా ఈ మహత్తరమైన వేడుకను అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమల రావు నిర్వహించగా,వ్యాఖ్యాతగా లక్ష్మీ స్వరూప వ్యవహరించి ఆహుతులను ఆనంద డోలికల్లో విహరింపజేశారు.

# తెలంగాణలో ఆగని రైతన్నల చావులు

## గడిచిన 48 గంటల్లో ఏడుగురు రైతులు మృతి


## కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లో ఇప్పటివరకు చనిపోయిన రైతులు 465 మంది



నివాస్ న్యూస్ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామానికి చెందిన జెల్ల దేవయ్య(51) సాగు నీరు సరిగ్గా రాక అప్పులు చెల్లించలేననే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లెకు చెందిన మంద చంద్రయ్య 4 బోర్లు వేసి, పంట పెట్టుబడికి రు.14 లక్షల అప్పు చేయగా.. బోర్లు పడక, నీరు రాక పంట ఎండిపోవడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు కొత్తగూడెం జిల్లా కూసుమంచి మండలం తురకగూడేనికి చెందిన యువ రైతు బుర్ర దర్గయ్య(30) పంట సాగుకు అప్పులు తెచ్చి వాటిని తీర్చలేక ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు నిర్మల్ జిల్లా భైంసా గ్రామానికి చెందిన హంపొలి ప్రభాకర్ రెడ్డి (42) అనే రైతు పంట పెట్టుబడికి చేసిన అప్పులు తీర్చలేక పొలంలోనే చెట్టుకి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లిలో యువ రైతు అరికాంతపు రాజు (38) రూ.14 లక్షలు పెట్టుబడి పెట్టగా, సరైన దిగుబడి రాకపోవడంతో అప్పు తీర్చలేనని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేటకు చెందిన యువ రైతు కడుదల విజేందర్ (36) పెట్టుబడి కోసం రూ.4 లక్షల అప్పు చేయగా, దిగుబడులు రాక చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఒత్తిడిని తట్టుకోలేక గుండెపోటుతో మృతి చెందాడు సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం మాసాన్ పల్లికి చెందిన బుజ్రంపల్లి దుర్గయ్య(74) బ్యాంకులో పాత రుణం చెల్లిస్తే కొత్త రుణం ఇస్తామని అధికారులు చెప్పడంతో పాత బాకీ అంతా చెల్లించాడు. అయినా కూడా కొత్త రుణం ఇవ్వకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై గుండెపోటుతో మృతి చెందాడు

# 299 మంది రోగులపై వైద్యుడి అత్యాచారం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 25

పవిత్రమైన వైద్య వృత్తి లోఉన్న ఓ వ్యక్తి విచక్షణ మరిచి క్రూరంగా ప్రవర్తించాడు. తన వద్దకు వచ్చే రోగులకు వైద్యం చేసి నయం చేయవలసింది పోయి వారిపై అకృత్యాలకు ఒడి కట్టాడు. అలా మూడు దశాబ్దాల పాటు తన సర్వీసులో ఏకంగా 299 మంది రోగులపై అత్యాచారానికి పాల్పడ్డాడు. వీరిలో ఎక్కువ మంది చిన్నారులే కావటం మరింత విచారకరం ఫ్రాన్స్ దేశంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ అత్యంత దారుణమైన ఘటనపై పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఫ్రాన్స్‌లోని బ్రిటానీ అనే ప్రాంతంలో 74 ఏళ్ల జోయెల్ లి స్కార్నెక్ అనే వైద్యుడు గతంలో ఓ ఆసుపత్రిలో సర్జన్ గా పని చేసేవాడు. 1989 నుంచి 2014 మధ్య అతడి వద్దకు వచ్చే రోగు లపై లైంగిక దాడి చేశాడు. వారు మత్తులో ఉండగా ఈ దారుణానికి పాల్పడేవాడు. అయితే జోయెల్ నిజస్వరూపం మాత్రం 2017లో బయటపడింది. తన పొరుగింట్లో ఉంటే ఆరేళ్ల చిన్నారిపై నింది తుడు అసభ్యంగా ప్రవర్తిం చటంతో కేసు నమోదైంది. ఈ కేసు దర్యాప్తులో భాగం గా పోలీసులు నిందితుడు జోయెల్ ఇంటిని తనిఖీ చేయగా విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. తన ఇంట్లో ఏకంగా 3 లక్షలకు పైగా ఫొటోలు, 650లకు పైగా అశ్లీల వీడియోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరో షాకింగ్ విషయమే మిటంటే.. చిన్నారులు, జంతువులకు ఎక్కువగా ఆకర్షితుడై శృంగార కార్యక లాపాలు నెరుపుతున్నట్లు నిందితుడి డైరీలో రాసుకున్నాడు. అంతేకాదు, ఎవరెవరిపై ఎలా లైంగిక దాడి జరిపాడో వంటి విషయాలను ఎప్పటి కప్పుడు నోట్ చేసుకోవడా న్ని గుర్తించి పోలీసు అధికారులు సైతం నిర్ఘాంతపోయారు. నాలుగు నెలలుగా ఈ కేసు విచారణ ముమ్మరం చేశారు. తాజాగా అతడు కోర్టులో నేరాన్ని అంగీకరించాడు 1989 నుంచి 2014 మధ్య 158 మంది అబ్బాయిలు 141 మంది అమ్మాయిలపై అతను అత్యాచారానికి పాల్పడినట్లు న్యాయ స్థానంలో తెలిపారు. వీరిలో అత్యధికులు చిన్నారులేనని పేర్కొన్నాడు నేను చాలా ఘోరమైన పనులు చేశా నా చర్యలకు పూర్తి బాధ్యత వహిస్తున్న అని జోయల్ తెలిపారు కోర్టుకు.. దీనిపై రేపు విచారణ కొనసాగనుంది, ఒకవేళ అతడు దోషిగా తేలితే జోయల్ చనిపోయే వరకు కఠిన కారాగార శిక్ష పడే అవకాశం ఉంది..

# ప్రభుత్వ ఆసుపత్రిలో అవినీతి రోగులు?

## -పటాన్చెరు ఏరియా ఆసుపత్రి అవినీతి మయంగా మారింది

## -బాలింతల ఆరోపణ






పటాన్ చేరు: ఫిబ్రవరి 25 (నివాస్ న్యూస్ ప్రతినిధి) పటాన్చెరు వందల పడకల ఏరియా ఆసుపత్రిలో మెటర్నటీ వార్డ్ బాలింతలు నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చడానికి డబ్బులు లేక ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే అవినీతిమయంగా ఉందని కాన్పుకు (ఏడు వేల రూపాయలు) తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కానింగ్ తీయడానికి , పుట్టిన పిల్లాడిని చూడాలంటే , సెలైన్ బాటిల్ పెడితే ముడుపులు ముట్టాల్సిందే. ఇలా వేల రూపాయలు పేద వాళ్ళ దగ్గర దోచుకుంటున్నారని బాలింతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ఆహారం విషయానికొస్తే సరైన సమయానికి ఇవ్వకపోగా ఉదయం 7:30 కి ఇవ్వాల్సిన టిఫిన్ 11 గంటలకు ఇస్తున్నారని, మధ్యాహ్నం ఇచ్చే భోజనంలో పురుగులు ఉండడంతో పాటు అన్నం సరిగ్గా ఉడికి ఉడకకుండా ఇస్తున్నారని, గుడ్లు సైతం మురిగి పోయిన నీసు వాసన తో ఉన్నవి ఇస్తున్నారని ఆసుపత్రి సిబ్బంది ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయం పై స్పందించిన ఆస్పత్రి సూపరెండేంట్ శ్రీనివాస్ రెడ్డి విచారణ చేపట్టి తగిన చర్యలు చేపడతామని వెల్లడించారు. అనంతరం మాట్లాడుతూ ఫుడ్ కాంట్రాక్టర్ ను పిలిపించి తమ సిబ్బందిని సస్పెండ్ చేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. శానిటేషన్ విభాగంలో అనేక ఫిర్యాదులు అందాయని వెంటనే విచారణ చేసి చర్యలు చేపడుతామన్నారు.

# గిరిజన విద్యార్థి కోసం ప్రత్యేక చొరవ చూపుతున్న ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ ఐఏఎస్

## వేదిక్ గణితం, ఉద్దీపకం మెటీరియల్ పై ప్రత్యేక శ్రద్ధ



నివాస్ న్యూస్ పాల్వంచ

గిరిజన విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో వేసే మొదటి అడుగు ప్రారంభం అయ్యేది పదవ తరగతిలో పొందిన మార్కుల తోటే ఆధారపడి ఉన్నందున శ్రద్ధగా చదివి పరీక్షలు బాగా రాసి అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించినప్పుడే మీరు పడ్డ కష్టానికి ఫలితం దక్కుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం నాడు పాల్వంచ మండలంలోని ఉల్వనూరు గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి పదో తరగతి విద్యార్థినిలతో కలిసి ఇంగ్లీష్ సబ్జెక్టు సంబంధించిన పాఠ్యాంశాలను తరగతి గదిలో కూర్చుని పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థినిలతో ప్రత్యేకంగా సమావేశమై పరీక్షలలో పాటించవలసిన మెలకువల గురించి సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు వ్యవసాయం మరియు కూలి పనులు చేసుకుంటూ మీ మీద ఎంతో నమ్మకముతో మా పిల్లలు బాగా చదువుకొని వృద్ధిలోకి వస్తారని ఆశపడతారని వారి ఆశను నమ్మకాన్ని వమ్ము చేయకుండా శ్రద్ధగా చదువుకొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులతో పాటు మీ విద్యాభ్యాసాన్ని పై చదువులు చదవడానికి వెసులుబాటు కల్పించుకోవాలని, పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్ మార్కులు నీట్, ఎంసెట్ లో వచ్చిన ర్యాంకుల ఆధారంగా మీరు అనుకున్నది చదవడానికి పదవ తరగతి మార్కులు తప్పనిసరిగా అవసరం పడతాయని, అందుకు క్రమశిక్షణతో చదువుకొని 10/10 ర్యాంకు వచ్చేలా కంకణం కట్టుకోవాలని అన్నారు. అనంతరం కిన్నెరసాని లోని ఆశ్రమ పాఠశాలలో వేదిక్ మాథ్స్ తరగతిని ఉపాధ్యాయురాలు విద్యార్థులకు బోధిస్తున్న తీరును పరిశీలించి పిల్లల చేత బోర్డుపై వ్రాయించి సంతృప్తి వ్యక్తం చేసిన అనంతరం ఆయన పిల్లలకు సూచనలు ఇస్తూ గణితం సబ్జెక్టు పై భయాన్ని పోగొట్టడానికి వేదిక్ మ్యాథ్స్ను ప్రవేశపెట్టడం జరిగిందని, పిల్లలు తప్పనిసరిగా లెక్కలు ఎలా చేస్తున్నది సంబంధిత టీచర్ గమనిస్తూ ఉండాలని, పిల్లల క్లాసులో నేర్చుకున్నదే గాక ఇంటికి పోయి ప్రాక్టికల్ గా చేయాలని అన్నారు. ఉదయం సాయంత్రం సూపర్వైజర్ స్టడీ అవర్స్ లో వేద గణితం సంబంధించిన ప్రాక్టీస్ పిల్లల చేత సంబంధిత హెచ్ఎంలు చేయించాలని అన్నారు. అలాగే ఉలవనూరు మరియు కిన్నెరసాని లో సైన్స్ ల్యాబ్ పరిశీలించి ఎక్స్పైరీ డేట్ అయిపోయిన రసాయనాలు ఏమైనా ఉంటే తీసివేయాలని, సైన్స్ ల్యాబ్ కు సంబంధించిన మెటీరియల్ కావాలంటే తన దృష్టికి తీసుకొని రావాలని పిల్లలకు మాత్రం తప్పనిసరిగా ప్రాక్టికల్ చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్, ఉలవనూరు హెచ్ఎం విజయలక్ష్మి, కిన్నెరసాని హెచ్ఎం రామారావు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 1న లక్ష రేషన్ కార్డులు ఒక్క రోజే భారీ మొత్తంలో పంపిణీకి ఏర్పాట్లు




హైదరాబాద్ నివాస్ న్యూస్

ఫిబ్రవరి 25హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో డిస్ట్రిబ్యూషన్ మార్చి 8 తర్వాత మిగతా ప్రాంతాల్లో పంపిణీ! హైదరాబాద్: ఒక్క రోజే లక్ష రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. మార్చి 1వ తేదీన వీటిని పంపిణీ చేయనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమలులో ఉన్న జిల్లాల్లో వీటిని పంపిణీ చేయడం లేదు. ఆ రోజు హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఉంటుంది. ఒకే రోజు లక్ష రేషన్ కార్డుల పంపిణీకి అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మిగతా జిల్లాల్లో మార్చి 8న అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో సుమారు 90 లక్షల రేషన్ కార్డులు ఉండగా.. 2.81 కోట్ల మంది లబ్ధిదారులున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త కార్డుల జారీ ప్రక్రియపై కసరత్తు చేస్తోంది. సుమారు 6 లక్షల వరకు కొత్త కార్డులు జారీ అయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతున్నది. ఇదిలా ఉండగా జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాల్లో 16,900 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. కొత్తగా రంగారెడ్డి జిల్లాలో 24 వేలు, వికారాబాద్ జిల్లాలో 22 వేలు, నాగర్‌కర్నూల్‌లో 15 వేలు, గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 13 వేల చొప్పున, నారాయణపేట జిల్లాలో 12 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి, వనపర్తి జిల్లాల్లో 6 వేల చొప్పున, హైదరాబాద్‌లో 285 మందికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు.

# ఎరగడి మంటలతో ఆదివాసి గిరిజన రైతు మామిడి తోట దగ్ధం..



నివాస్ న్యూస్ ప్రతినిధి తాడ్వాయి : ములుగు జిల్లా తాడ్వాయి లింగాల గ్రామపంచాయతీ పరిధిలోని ఒడ్డుగూడెం గ్రామానికి చెందిన చేల చిన్న ఎర్రయ్య కు చెందిన ఐదు ఎకరాల మామిడి తోట ఎరగడి మంటలతో పూర్తిగా కాలి బూడిదయింది. గత రెండు రోజుల నుండి ఒడ్డుగూడెం లో జోగన్న గొర్రె గుట్ట నుండి మంటలు వ్యాపించాయి. సోమవారం సాయంత్రం 6, 7 గంటల ప్రాంతంలో పూర్తిగా కాలిపోయింది. తెల్లారి పోయి చూసేసరికి మామిడి తోటలో ఉన్న చెట్లని ఎరగడి మంటలతో పూర్తిగా దగ్ధమైపోయాయి. చేల చిన్న ఎర్రయ్య ఐదెకరాల మామిడి తోట లో 350 మామిడి మొక్కలు పూర్తిగా కాలిపోయాయి. గతంలో 2021 సంవత్సరంలో నాబార్డ్ కింద రైతులకు మొక్కలు అందించినట్లు అవి పెద్దగా అయ్యాయని రైతు ఆవేదన చెందారు.

# కన్నులపండువగా పాఠశాల వార్షికోత్సవం..





నివాస్ న్యూస్ ప్రతినిధి అశ్వారావుపేట : మండలంలోని గుమ్మడి వల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల వార్షికోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు తాళ్ళపాటి వీరేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థిని విద్యార్థులు ఆడి పాడారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు సమీస్తున్న తరుణంలో ప్రతీ విద్యార్థి చదువు పై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్ ,ఎం.శ్రీనివాస్, రామచంద్రరావు,అజార్ జానీ బేగం,అనూష,అరుణ,క్రిష్ణంరాజు లు పాల్గొన్నారు.

# పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించండి ఎమ్మెల్యే సత్యానందరావు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీ గణేష్ కుమార్,వాసిరెడ్డి రాంబాబు.



రావులపాలెం నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 25. రావులపాలెం గ్రామం మార్కెట్ ఏరియా మరియు కొత్త కాలనీలో జరిగిన ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీ కుమార్, నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు,బండారు సంజీవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఇంటింటికీ వెళ్లి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి ఎమ్మెల్యే అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కేవీ సత్యనారాయణ రెడ్డి,చిలువూరి సతీష్ రాజు,గుత్తుల పట్టాభి రామారావు,పాలూరి సత్యానందం,మాసబత్తుల ఆనందరావు,కోట రమణి దుర్గ,అంబటి కిషోర్,సాధనల శ్రీను,కోట వెంకటేశ్వరరావు,పడాల బుల్లి కొండారెడ్డి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శ్రీమంతం కార్యక్రమం



నివాస్ న్యూస్ ప్రతినిధి పిడుగురాళ్ల పట్టణంలోని స్థానిక మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు విద్యాధికారి వై శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సిడిపిఓ టి ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో జ్ఞాన జ్యోతి కార్యక్రమంపై వారం రోజులుగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ ధనలక్ష్మి , సిడిపిఓ కార్యాలయ సిబ్బంది. అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా మంగళవారం చివరి రోజు కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారి టి ప్రసన్న కుమారి మాట్లాడుతూ సీమంతం తల్లి సౌభాగ్యాన్నీ, పుట్టబోయే బిడ్డ దీర్ఘాయుష్షునూ కోరుతూ చేసేది. కడుపులో బిడ్డ ఆరోగ్యకరంగా ఎదగాలనే ఆశయంతో ఈ వేడుక చేస్తారు. గర్భిణి శారీరకంగానూ, మానసికంగానూ ఉల్లాసంగా ఉండాలని కాంక్షిస్తూ దీనిని నిర్వహిస్తారు. 'స్త్రీ సంస్కార రూపం సీమంతోన్నయనాఖ్యం కర్మచ తంత్రేణ కరిష్యే' అనే సంకల్పంతో సీమంతం చేస్తారు.ప్రారంభ తరగతులలో ఆటల – ఆధారిత అభ్యసన, సముగ్రాభివృద్ధి, బాల్యారంభ, సంరక్షణ, విద్యా, జాతీయ విధానం, పిల్లల అభ్యాసనలో తల్లిదండ్రుల భాగస్వామ్యం, సమాజ భాగస్వామ్యం గురించి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంనకు కోర్సు డైరెక్టర్ గా ఎల్ ధనలక్ష్మి, రిసోర్స్ పర్సన్ గా ఓ పోతురాజు, టి ప్రసన్న కుమారి, ఎస్ నాగమణి, రత్నకుమారి వ్యవహరించారు. పర్యావరణ బాధ్యతలను ఎంఈఓ వై శ్రీనివాసరావు, ఎం లక్ష్మణ్ వ్యవహరించారు.

# ఆలమూరులో సంఘం డైరీ వారి మిల్క్ పార్లర్ ని ప్రారంభించిన డాక్టర్ చల్లా.



ఆలమూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 25. మండల కేంద్రం ఆలమూరులో సంఘం డైరీ వారి లక్ష్మి నారాయణ మిల్క్ పార్లర్ ని ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు చేతుల మీదుగా సోమవారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ పార్లర్ వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతూ నిర్వాహకులకు మంచి లాభాలు రావాలని ఆకాంక్షిస్తున్నానని ఆయన అన్నారు. పార్లర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గన్ని వెంకటేశ్వర రావు,వంటిపల్లి సతీష్,నార్కెడిమిల్లి వెంకన్నబాబు,వెత్సా నానాజీ,వెత్సా నెహ్రూ,వెత్సా రాము,రామానుజుల శేషగిరిరావు,నెక్కంటి ప్రసాద్,రేలంగి నాగు,చల్లా సత్తిబాబు,గన్ని కృష్ణయ్య,ర్యాలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బి.ఉమకు బ్రెయిన్ ఫీడ్ ఎక్సెంప్లరీ ఉమన్- 2025 అవార్డు


నివాస్ న్యూస్ ప్రతినిధి ఉండ్రాజవరం (తూర్పు గోదావరి) : మండలంలోని పాలంగిలో గోల్డెన్ కిడ్స్ స్కూల్ ను నిర్వహిస్తున్న బి.ఉమకు ప్రతిష్టాత్మక బ్రెయిన్ ఫీడ్ ఎక్సెంప్లరీ ఉమెన్ ఆఫ్ ఎడ్యుకేషన్ అవార్డు –2025 సాధించినట్లు ఆమె మంగళవారం తెలిపారు. పాఠశాలకు సెక్రటరీ, కరస్పాండెంట్ గా వ్యవహరిస్తున్న బి.ఉమ కు ఆదివారం తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ కల్చరల్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన అవార్డు తో సత్కరించినట్లు ఆమె తెలిపారు. విద్యారంగంలో ఆమె చేసిన వినూత్న ఆలోచనలు, పిల్లల సర్వతోముఖాభివృద్ధికి నిబద్ధతను ప్రదర్శించినందుకు ఆమెకు ఈ గౌరవనీయమైన గుర్తింపు లభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఈ విజయం నాణ్యమైన విద్యను అందించడంలో అంకితభావం, అభిరుచికి నిదర్శనమనీ, గోల్డెన్ కిడ్స్ స్కూల్ తన నాయకత్వంలో ఉ ండటం గర్వంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ తోపాటు, సాంస్కృతిక, సాంప్రదాయ కార్యక్రమాలు కూడా చేస్తూ విలువలతో కూడిన విద్యనందిస్తున్న ఆమెకు ఈ అవార్డు లభించడం అభినందనీయమని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

# అత్యంత వైభవంగా లక్ష్మీ నృసింహని శాంతి కళ్యాణం....




సఖినేటిపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 25: డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం నందు బహుళ ద్వాదశి సందర్భంగా స్వామి వారి శాంతి కళ్యాణంను ప్రధాన అర్చక శ్రీనివాస కిరణ్, స్థానాచార్యులు రంగాచార్యులు అత్యంత వైభవంగా నిర్వహించడమైనది. విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పాణిగ్రహణం, మాంగళ్య ధారణ, ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలతో వైభవంగా భక్తుల గోవింద నామాలు మధ్య కళ్యాణ వేడుకను అర్చకస్వాములు శ్రీనివాసు నిర్వహించారు. కళ్యాణం 28 జంటల భక్తులు పాల్గొన్నారు. కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు కండువా, రవికతో సన్మానం, తలంబ్రాలు,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ పి.విజయ సారధి, ఆచార్య, అర్చక, వేదపండితలు, సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉగాది కవితల పోటీలు...



నివాస్ న్యూస్ ప్రతినిధి పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ: ఫిబ్రవరి 25: ఉగాది సందర్భముగా చివటం సంగీత సాహిత్య కళావేదిక ద్వారా ప్రముఖ రచయిత్రి గుండాల గీతామహాలక్ష్మి రాష్ట్రస్థాయి కవితల పోటీలు నిర్వహిస్తున్నట్లు పత్రికలకు తెలిపారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులుఉంటాయని, ఇంకా రెండు ప్రత్యేక బహుమతులు కూడా ఉంటాయని తెలిపారు. రచయితలకు నచ్చిన ఏదైనా సామాజిక అంశం తెల్ల కాగితం పై 25 లైన్లు మించకుండా రాసి, విడిగా మీ హామీ పత్రంతో పాటు మీ అడ్రస్సు ఫోన్ నెంబర్ తప్పనిసరిగా రాసి పంపాలని, గతంలో ప్రచురణ అయిన కవితలు పంపరాదని తెలిపారు. కవితలు వచ్చేనెల 25 తేదీ లోపు పోస్ట్ ద్వారా కింది అడ్రస్ కు పంపాలని చివటం సుబ్బారావు తెలిపారు. చివటం సుబ్బారావు, జె.వి.ఎల్. నగర్ పెనుగొండ, పెనుగొండ మండలం, 534320 ఆంధ్ర ప్రదేశ్ సెల్ 9849528590 నెంబర్ కుసంప్రదించవచ్చని తెలిపారు

# ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎలక్షన్ పోలింగ్ కేంద్రాలు పరిశీలన



అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి :ముమ్మిడివరం మండలం జడ్పీ గర్ల్స్ హైస్కూల్ నందు మరియు జడ్పీ హైస్కూల్ నందు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎలక్షన్ కు పోలింగ్ కేంద్రాలు ను పరిశీలన చేస్తున్న రెవిన్యూ డివిజనల్ అధికారి వారు మాధవి మండల పరిషత్ అభి వృద్ధి అధికారి తాడి వేంకటాచార్య, మండల తహశీల్దార్ వారు యం సుబ్బ లక్ష్మి , స్టేషన్ హౌసింగ్ ఆఫీసర్ జ్వాలా సాగర్, పరిశీలన చేసియున్నారు. కార్యక్రమం లో విఆర్వో లు పాల్గొనియున్నారు.

# జిల్లా ప్రజానీకానికి వేమిరెడ్డి దంపతుల మహా శివరాత్రి శుభాకాంక్షలు



కోవూరు నివాస్ న్యూస్ ప్రతినిధి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రజలకు మరియు కోవూరు నియోజకవర్గం ప్రజలకు శివం అంటే చైతన్యమని శివుడు లింగాకారంలో ఉద్భవించిన పవిత్ర దినం మహాశివరాత్రి సందర్భంగా నెల్లూరు జిల్లా ప్రజలుకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అభిషేక ప్రియుడైన శివుడు ఆది దేవుడని కోరిన వరాలిచ్చే భోళా శంకరుడి అనుగ్రహంతో ప్రజల జీవితాలు ఆనందమయం కావాలని ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. శివరాత్రి నాడు భక్తి శ్రద్ధలతో జాగరణ చేసి పరమేశ్వరుడిని ఆరాధించాలని కోరారు. ఆలయాలు హర హర మహాదేవ నినాదాలతో మారుమ్రోగాలని పిలుపు నిచ్చారు. శివతత్వం సర్వ మానావాళికి సదా అనుసరణీయమని వేమిరెడ్డి దంపతులు పేర్కొన్నారు. శుభాలు కలిగించే ఆ శంకరుడి అనుగ్రహంతో నెల్లూరు జిల్లా పాడి పంటలతో సుభిక్షంగా వుండాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే కోటలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ పదవులలో ముదిరాజ్ నాయకులకు కేటాయించాల

## కాంగ్రెస్ నాయకుడు ఎల్. వెంకటేష్ ముదిరాజ్

శేరిలింగంపల్లి (ఫిబ్రవరి 25) నివాస్ న్యూస్ ప్రతినిధి తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానాలను ముదిరాజ్ నాయకులకు కేటాయించాలని గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గం ముదిరాజ్ సేవా సమితి యువత అధ్యక్షులు ఎల్. వెంకటేష్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగలను చేయడంతో బీసీలలో అత్యధిక జనాభా ముదిరాజ్ సామాజిక వర్గం గా తేల్చడం అభినందనీయం అంటూ తెలియజేశారు చట్టసభలలో ముదిరాజ్ నాయకులు అధిక సంఖ్యలో లేకపోవడం వల్ల ముదిరాజ్ సామాజిక వర్గానికి తీరని లోటుగా భావిస్తున్నాం కాబట్టి ఖాళీ అయినటు వంటి ఎమ్మెల్సీ స్థానాలను అలాగే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నాయకులకు అవకాశం కల్పించాలని



యావత్ తెలంగాణ ముదిరాజ్ సామాజిక వర్గం తరఫున రాష్ట్ర ప్రభుత్వాని కోరడం జరుగుతుంది

# కొండపి నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్





సింగరాయకొండ నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 25. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పిఎసి సభ్యులు కొండపి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రత్యేకంగా కొండపి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల పరిధిలోని అన్ని వర్గాల ప్రజలకు ఆయన మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతున్నారు ఈ సందర్భంగా డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగలు ఉపవాసం ఆ శివునిపై ధ్యానం ఆత్మ పరిశీలన సామాజిక సామరస్యాన్ని పాటిస్తూ భక్తి ప్రవత్తులతో అన్ని శివాలయాల్లో జాగరణ పాటిస్తున్న ప్రతి భక్తుడికి ప్రతి భక్తురాలకి ఆ పరమశివుని ఆశీర్వాదం ఎల్లవేళలా స్వామివారి కరుణ కటాక్షాలు అన్నివేళలా పుష్కలంగా ఉండాలని డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు అంతేకాకుండా మహాశివరాత్రి శివపార్వతుల పరిణయం జరిగిన పర్వదినాన హర హర మహాదేవ శంభో శంకర అంటూ ముక్కంటి ఆలయాన్ని ముక్తకంఠంతో భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్న వేళ ఆ దేవదేవుడు పరమశివుని ఆశీస్సులు ప్రత్యేకంగా కొండపి నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలకు అదేవిధంగా యావత్ దేశ ప్రజలకు పరమశివుని కరుణ కటాక్షాలు మనస్ఫూర్తిగా పుష్కలంగా ప్రతి కుటుంబానికి స్వామివారి ఆశీర్వాదములు ఉండాలని శివనామస్మరణలతో గ్రామస్థాయి నుంచి దేశ రాజధాని స్థాయి వరకు పరమశివుడు దేవాలయాల్లో కోట్లకు కోట్లాదిమంది భక్తులు శివనామస్మరణముతో శివాలయాలు వద్ద భక్తజనం స్వామివారి ఆశీర్వాదాలు కోసం ఉపవాస దీక్షలతో ఉండే ప్రతి భక్తులకు అలాగే స్వామివారికి నేడు మహాశివరాత్రి పర్వదిన శుభ సందర్భంగా యావత్ ప్రజానీకానికి అలాగే కొండపి నియోజకవర్గం అన్ని వర్గాల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పిఎసి సభ్యులు కొండపి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు

# మహాశివరాత్రి శుభాకాంక్షలు – మైలా వెంకట రామా రాజు





నివాస్ న్యూస్ ప్రతినిధి చెబ్రోలు: పొన్నూరు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే సంఘం డైయిరి చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గారికి, ప్రజలకు,పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుగుదేశం పార్టీ చేబ్రోలు మండల అధ్యక్షుడు మైలా వెంకటరామరాజు.

# ఎద్దుల బల ప్రదర్శన పోటీలు



కొడవలూరు నివాస్ న్యూస్ ప్రతినిధి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం గండవరం గ్రామంలోని శ్రీ గంగా పార్వతీ సమేత ఉదయ కాళేశ్వర స్వామి వారి దేవస్థానం లో శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన ఎద్దుల బల ప్రదర్శనలను జండా ఊపి ప్రారంభించిన వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి మరియు ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి మరియు కార్యక్రమంలో కార్పొరేటర్లు మరియు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం వీక్షించేందుకు వేలాదిగా తరలివచ్చిన చుట్టుపక్కల గ్రామ ప్రజలు. పై కార్యక్రమం సర్పంచ్ బొచ్చు రాజకుమారి, ఉపసర్పంచ్ ఆలం మాల కొండయ్య మరియు నీటి సంగం ప్రెసిడెంట్ కంచి ఈశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో జరిగినది మరియు చుట్టుప్రక్కల గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు

# కాకాణితో ఆనం భేటీ



నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి శ్రీ పొట్టి శ్రీరాముల నెల్లూరు జిల్లా నెల్లూరు లో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ని జిల్లా పార్టీ కార్యాలయం నందు నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు నగర అధ్యక్షుడుగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం తరుపున 37వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్ ని ప్రతిపాదన చేయడం జరిగింది.ఈ సందర్భంగా పలు రాజకీయాల అంశాలపైన చర్చించడం జరిగింది. నెల్లూరు నగర అధ్యక్షుడుగా నియమకాన్ని ప్రతిపాదనకు సహకరించిన నెల్లూరు నగర సమన్వయకర్త, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు. తెలిపినారు

# జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి కలిసిన కొండ్రెడ్డి



నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి ని నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు బుధవారం విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి మాజీ మంత్రి కాకాణిని నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్డులోని ఆయన నివాసంలో కలిసి పలు అంశాల పైన చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ఎమ్ఈ మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాస్ ఉన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.....



చీరాల .నివాస్ న్యూస్ ప్రతినిధి ఎన్ ఆర్ అండ్ పి ఎం. హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రోటరీ క్లబ్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీ పి .వి.ప్రజ్ఞ హాస్పిటల్స్ అధినేత డా. పి . శ్రీనివాస్ ఎం డి,కార్డియాలజీ,డా.బి.మంజు వాణి ఎం డి జనరల్ మెడిసిన్, డయాబెటలజిస్ట్ వారి సారధ్యంలో ఉచిత గుండె, డయాబెటిక్ వైద్య శిబిరం ను రోటరీ క్లబ్ నందు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 88 మందికి బరువు,రక్తపోటు,రాండమ్ బ్లడ్ షుగర్ టెస్టింగ్,బి ఎంఐ,ఇ సి జి,పరీక్షలు ఉచితముగా నిర్వహించారు. హార్ట్ స్ట్రోక్ వచ్చినపుడు సి పి ఆర్ ఎలా చేయాలి, గుండె జబ్బులు,షుగర్ కంట్రోల్లో వుండటానికి తీసుకోవలసిన ఆహారం,చేయవలసిన వ్యాయామం గురించి వివరించి డాక్టర్లు రోగులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పోలుదాసు రామకృష్ణ,సెక్రటరీ చారగుళ్ళ గురుప్రసాద్, గ్రంధి నారాయణమూర్తి, చందులూరి బాల వెంకటేశ్వరరావు, నక్కల సురేష్ బాబు,గుద్దంటి రమేష్,చింతారమేష్, జి.వై.ప్రసాద్,తిరుపతిరావు, సుబ్బారావు, శ్రీనివాసరావు, వీరాంజనేయులు,వాకింగ్ సభ్యులు,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



నివాస్ న్యూస్ ప్రతినిధిపిడుగురాళ్ల మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు పూజా కార్యక్రమాల్లో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు యువనాయకులు యరపతినేని నిఖిల్ పాల్గొనటం జరిగింది. అనంతరం శివరాత్రి పర్వదినాన వచ్చే భక్తుల కోసం చేస్తున్న వసతి భద్రత ఏర్పాట్లను గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు పరిశీలించడం జరిగింది

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు



అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 25,:ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల శాసన మండలి సభ్యుల ఎన్నికలు ఫిబ్రవరి 27 గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగునున్న నేపథ్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు లేదా ఇతర ప్రైవేటు సంస్థల యాజమాన్యాలు/ అధికారులు.. తమ సంస్థలలో పనిచేసే ఉద్యోగులు/కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కార్యాలయానికి/ పని ప్రదేశానికి ఆలస్యంగా హాజరుకావడానికి అనుమతి, షిఫ్టుల మార్పు, కొంత సమయం మేర విధులనుంచి మినహాయింపు ఇవ్వడం వంటి సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ , ఎన్నికల అధికారి ఆర్ మహేష్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో ఆదేశించారు.

# నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థినిలకు లాప్టాప్ లుసత్యం వాసంశెట్టి ఫౌండేషన్

## పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువు ఆగకూడదు



అమలాపురం/ రామచంద్రపురం,నివాస్ న్యూస్ ప్రతినిధిఫిబ్రవరి 25: రామచంద్రపురంలోని "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తున్నారు. ఈ సేవా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం రామచంద్రపురంకు చెందిన ఇద్దరు నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థినిలు గోడి మౌనిక, ఆరంగి మల్లేశ్వరి, సౌమ్య( సిస్టర్స్ )లకు రూ.1.90 లక్షలు విలువచేసే రెండు లాప్టాప్ లను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ సత్యం మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువు ఆగకూడదనే తన కుమారుని మహోన్నత ఆశయం మేరకు ఫౌండేషన్ స్థాపించామని వెల్లడించారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు లాప్టాప్ చాలా అవసరమని, ఆర్థిక స్తోమత లేని నిరుపేద కుటుంబాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులకు ఇంజనీరింగ్ ఉన్నత విద్య కోసం ఈ లాప్టాప్ లు అందజేయడం జరిగిందని అన్నారు.చదువును మించిన ఆస్తి మరొకటి లేదని, ప్రతి ఒక్కరు చదువుకుని ఉన్నతంగా స్థిరపడాలనేది తమ లక్ష్యం అన్నారు.పేద కుటుంబంలో పుట్టి, ఆర్థిక స్తోమత లేక, ఉన్నత చదువులు చదవలేక మధ్యలో చదువు ఆపేసి ముందుకు వెళ్లలేని విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదువు ఆగకూడదనే తన కుమారుని ఉన్నత ఆశయం మేరకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ స్థాపించి సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు.ఇటీవల తమ ఫౌండేషన్ ద్వారా చేపట్టిన మెగా సాఫ్ట్ వేర్ జాబ్ మేళా ద్వారా 28 మంది నిరుద్యోగులకు ప్రముఖ ఐటీ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించామని సంతృప్తి వ్యక్తం చేశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా నిరుపేదలైన కొంతమంది విద్యార్థులను దత్తత తీసుకుని చదివిస్తున్నట్టు వెల్లడించారు. పేదరికంలో ఉన్న తమకు లాప్టాప్ లు అందించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం కి ఇరువురు విద్యార్థినిలు మౌనిక, మల్లేశ్వరిలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాసవాగులో బిఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ లేక ఇబ్బంది.




ఎటపాక ఫిబ్రవరి 25 నివాస్ న్యూస్ ప్రతినిధిఅల్లూరి జిల్లా మండలంలోని రాంగోపాలపురం గ్రామపంచాయతీ ఇటీవలే బాసవాగంలో సుమారు 6నెలలకిందట నిర్మించిన బిఎస్ఎన్ఎల్ టవర్ ఇంతకీ దీని వల్ల లోపంమో తెలియని పరిస్థితి నెలలుగా సిగ్నల్ వస్తూపోతున్నాయి సిగ్నల్స్ లేకుండా ఉంటాయి ఎందుకంటే ఎక్కువగా బిఎస్ఎన్ఎల్ సీమ్ లు వాడుతున్నారు గతం లో ఎయిర్టెల్ జియో వాడేవారు బిఎస్ఎన్ఎల్ టవర్ దగ్గర్లోవేయడంతో సంతోషంతో అందరూ బిఎస్ఎన్ఎల్ గా మారారు.రాంగోపాల్ పురం పంచాయతీ పరిధిలోని 10 కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రజలు సిగ్నల్స్ లేకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఆగచాట్లుపడుతున్నారు.బిఎస్ఎన్ఎల్ ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడం. స్థానిక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలనే తరచు బాసవాగులో బిఎస్ఎన్ఎల్ సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు ఖగోలు పడుతున్నారు. ఓకే సెల్లో ఎయిర్టెల్ బిఎస్ఎన్ఎల్ సిమ్ లో ఉన్న వినియోగదారులు నిర్బంధులు లేనప్పటికీ కేవలం బిఎస్ఎన్ఎల్ సిమ్ వినియోగిస్తున్న వినియోగదారులకు మాత్రం ఆగచాట్లు తప్ప రోజులకు పైగా బిఎస్ఎన్ఎల్ సేవలకు అంతరాయం కలుగుతున్న అధికారులు ఎందుకు లక్ష్యంగా ఉండిపోతున్నారని వినియోగదారుడు ప్రశ్నిస్తున్నారు. బిఎస్ఎన్ఎల్ సేవలు మోరాయించడంతో అత్యవసర సమాచారం బంధువులకు మిత్రులకు చేరవేసందుకు బిఎస్ఎన్ఎల్, ఎయిర్టెల్ వినియోగిస్తున్న వినియోగదారులపై ఆధారపడే వలసి వస్తుందని వినియోగదారుడు వాపోతున్నారు. ఇప్పటికైనా బిఎస్ఎన్ఎల్ రీజినల్ డివిజన్ ఉన్నంత అధికారులు స్పందించి బిఎస్ఎన్ఎల్ సేవలకు అంతరాయం కలగకుండా సరైన పరిష్కార మార్గం చూడాలని వినియోగదారులు పడుతున్న కష్టాలకు చేరాదించాలని రాంగోపాలపురంపరిసర ప్రాంతా ప్రజలు కోరుచున్నారు.

# విలీన మండలాల సమస్యల పరిష్కారం కోసం పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించండి

## టిడిపి పార్టీ నాయకులు బొల్లా.పుల్లయ్య, యువ నాయకుడు దానే.రాజు

ఎటపాక,ఫిబ్రవరి 25, నివాస్ న్యూస్ ప్రతినిధి అల్లూరి జిల్లా ఉమ్మడి తూర్పు –పచ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గన్నవరం, కృష్ణవరం పంచాయతీలో ఉన్న పట్టభద్రులు ను కలిసి తెలుగుదేశం కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ ని మొదటి ప్రాదన్యత ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ బ్యాలెట్ నమూనా పత్రాల అందజేసి బొల్లా పుల్లయ్యఅభ్యర్థించారు, విలీన మండల సమస్యల పరిష్కారం కోసం శాసన మండలి మాట్లాడే అవకాశం ఉంటుందని అలాగే కూటమి ప్రభుత్వం యువత కు ఉద్యోగ కల్పన, ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులకు పెన్షన్లకు గత ప్రభుత్వం కంటే మెరుగైన సేవలు కూటమి ప్రభుత్వం అందిస్తుందని మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుంది అని, గత ప్రభుత్వ ఉద్యోగులకు పెట్టిన బకాయి 519 కోట్ల జిపిఎఫ్ బకాయిలు విడుదల చేశారని రాబోయే రోజుల్లో మరన్ని మంచి

పనులు చేయడం కోసం టీడీపీ కూటమి బలపరస్తున్న అభ్య ర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అయన కోరారు. ఈకార్యక్రమంలో బొల్లా పుల్లయ్య,దానే.రాజు, ఏసుపాక.బాలాజీ, దాసరి. పెదబాబు, తదితరులుపాల్గొన్నారు.

# నీతి నిజాయితీ నిబద్ధతే నా నైజం

## కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అరిగల శివరామ ప్రసాద్ (రాజా)



బాపట్ల నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 25 ఫిబ్రవరి 27వ తేదీన జరగనున్న పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కృష్ణ గుంటూరు జిల్లాల ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అరిగల శివరామ ప్రసాద్ (రాజా) మీడియా సమావేశంలో అన్నారు. పట్టభద్రులకు తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని సీరియల్ నంబర్ 5 వద్ద. 1 వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి అరిగెల శివరామ ప్రసాద్ (రాజా) మాట్లాడుతూ బెజవాడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నాను. గతంలో నేను ఆంధ్ర యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడిగా విద్యార్థుల సమస్యల పట్ల పలు పోరాటాలు చేసి విజయం సాధించాను. విద్యార్థి నాయకుడిగా మంచి పేరు తెచ్చుకున్నాను. లా పూర్తి చేసుకుని 2004 నుంచి బెజవాడ బార్ అసోసియేషన్ లో ప్రాక్టీస్ చేస్తున్నాను. హనుమాన్ జంక్షన్ లో ఉచిత న్యాయ సలహా కేంద్రం పెట్టి ప్రజలకు సేవ చేస్తున్నాను. గత 20 సంవత్సరాల నుంచి అన్ని ప్రాంతాలలో పేద ప్రజలకు ఉచిత సేవ చేస్తున్నాను. న్యాయవాదిగా విజయవాడ కోర్టులో ప్రాక్టీస్ చేస్తూ గత సంవత్సరం జరిగిన ఎన్నికలలో 670 ఓట్ల మెజారిటీతో గెలిచి ప్రధాన కార్యదర్శిగా ఉన్నాను. నాలో ఉన్న నీతి నిజాయితీ నిబద్ధత చూసి న్యాయవాది సహోదరులు సోదరులు నన్ను గెలిపించారు. కృష్ణా గుంటూరు జిల్లాలో న్యాయవాదులపై జరిగిన దాడుల ను నేను ప్రత్యక్షంగా వెళ్లి వారిని పరామర్శించి వారికి సహాయం చేయడం జరిగింది. పేదవాడికి ఎక్కడ అన్యాయం జరిగిన నా దృష్టికి వస్తే తక్షణమే స్పందించి వారి తరపున నేను వారికి న్యాయం చేస్తాను. నేను రాజకీయ నాయకుడిని కాదు ఒక సాధారణ పౌరుడుని మాత్రమే. గ్రాడ్యుయేట్ మిత్రులారా ఆలోచించండి రేపు జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికలలో రాజకీయ పార్టీలకు అతీతంగా నన్ను గెలిపించి విజయాన్ని చేకూర్చండి. మీరంతా చదువుకున్న వ్యక్తులు ఆలోచించి ఓటేసి నన్ను గెలిపించండి. గెలిచిన తక్షణమే జాబు క్యాలెండర్ ని రిలీజ్ చేస్తాను. నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేస్తాను. గుంటూరు పట్నం లో నేను గ్రూప్ 1 గ్రూప్ 2 కు ప్రిపేర్ అయ్యే సమయంలో చాలా బాధలు చవి చూశాను. రిక్రూట్మెంట్ ఇన్ టైంలో వచ్చేది కాదు, రిక్రూట్మెంట్ ఫిల్లింగు జరిగేది కాదు, ఎగ్జామ్స్ ప్రణాళిక బద్ధంగా జరిగేవి కాదు. విద్యార్థి దశలో విద్యార్థుల బాధలు ఎన్నో చూశాను. ముఖ్యంగా (ప్రైవేట్ టీచర్స్ ఉద్యోగరీత్యా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వారి సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తా. ప్రైవేటు టీచర్స్ కి ఆదివారం సెలవు లేకుండా, పనిగంటలు ఎక్కువగా చూపిస్తూ వారి శ్రమను దోపిడీ చేస్తున్నారు. న్యాయవాదులకు, జర్నలిస్టులకు, ప్రైవేటు టీచర్స్కు ఒక రక్షణ చట్టం కావాలి. చదువుకున్న పట్టభద్రులందరూ ఒకసారి ఆలోచించి సీరియల్ నెంబర్ 5 పై 1 అనే అంకె వేసి నన్ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి శివరాం ప్రసాద్ (రాజా) మరియు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థి ఆలపాటిని గెలిపించండి.

## బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివ న్నారాయణ



బాపట్ల నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 27 న జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని అఖండ మెజార్టీతో గెలిపించాలని బాపట్ల జనసేన ఇంచార్జ్ నామన శివన్నారాయణ అన్నారు. బాపట్ల నియోజకవర్గం, బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో నామన వెంకట శివ న్నారాయణ మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మద్దతిస్తూ వారిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఆలపాటి రాజా గెలుపె లక్ష్యంగా మనందరం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రూరల్ మండలం పార్టీ అధ్యక్షులు దాసరి యేసుబాబు, పిట్లవాని పాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బ్యాగ్ (దాదా), ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు మరియు బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ సభ్యురాలు అగిశెట్టి విజయ మాధురి, లీగల్ సెల్ కత్తి నాగలక్ష్మి, కొక్కిరాల రాజేంద్ర, షేక్ కరీముల్లా, జిడుగు రాజేష్ కుమార్, ఆగిశెట్టి శ్రీకాంత్, ఆకుల కోటేశ్వరరావు, చర్లపల్లి ఏసోబు, నాయుడు ఆనంద్, సయ్యద్ అన్సారి, షేక్ రఫీ, నామన శ్యామ్ కుమార్, గంట నాగమల్లేశ్వరరావు, సయ్యారం వంశీ కిరణ్, సిహెచ్ సత్యనారాయణ, సిహెచ్ సాయి మురళి, మరియు జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇది పంట కాలవ లేక మురికి కాలువ.

**ప్రశ్నించేవారు లేక చెత్తాచెదారంతో నిండిపోతున్న పంట కాలువలు.**
**యథేచ్ఛగా చెత్తాచెదారం పంట కాలవలో వేస్తున్న పట్టించుకోని ఆలమూరు పంచాయితీ.**
**ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేని అధికారులు.**
**ఎన్నిసార్లు చెప్పినా పంట కాలవలో చెత్తాచెదారం వెయ్యవద్దు అని వాపోతున్న చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి.**
**దిగువ పంట పొలాలకు నీరు అందక రైతులు ఇక్కట్లు.**



ఆలమూరు నివాస్ న్యూస్ ప్రతినిధి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలోని ఎగువ నుండి దిగువకు ప్రవహించే పంట కాలువ సైతం చెత్తాచెదారంతో, వ్యర్థాలతో నిండిపోయింది. చింతలూరు నేటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి ఎన్నిసార్లు చెప్పినా పంట కాలువలో చెత్తాచెదారం వెయ్యవద్దు అని వాపోతున్న యథేచ్ఛగా చెత్తాచెదారం పంట కాలవలో వేస్తున్నారు. ఈ విషయం పంచాయతీ దృష్టికి తీసుకువెళ్లిన పంచాయితీ సిబ్బంది, అధికారులు పెడచెవునా పెడుతున్నారు. ఈ విధంగా పంట కాలువ ఉంటే రైతులు నీరు అందక ఎంత ఇబ్బంది పడుతున్నారో తెలియజేసిన పట్టించుకోవడం లేదు. ఇదే విధంగా ఉంటే పంట పొలాలు నాశనం అవుతాయి.కానీ పారిశుద్ధ్యంలో విఫలం అవుతున్న ఆలమూరు పంచాయతీ అని రైతులు వాపోతున్నారు. చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి పంట కాలువలు శుభ్రం చేస్తున్న రైతులకు నీరు అందే విధంగా కృషి చేస్తున్న, కనీసం ఆలమూరు పంచాయతీ సిబ్బంది, అధికారులు పట్టనట్టు వ్యవహరించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలు ఉత్సవాల్లో ప్రముఖ శైవ క్షేత్రాలు ఉత్సవాలకు సిద్ధమైన శివయ్యలు.

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 25

మహాశివుడికి ఎంతో ఇష్టమైన రోజు మహా శివరాత్రి. అందుకే భక్తులు ఆ రోజంతా శివ నామాన్ని స్మరిస్తారు. రాత్రంతా జాగారం చేస్తారు. భోళా శంకరుడిని ప్రసన్నం చేసుకునేందుకు ఉపవాసం ఉంటారు. భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. అన్ని శైవ క్షేత్రాల్లో అంగరంగ వైభవంగా ఉత్సవాలు చేస్తారు. తెలంగాణలో ఎన్నో శైవ క్షేత్రాలు ఉన్నాయి. అందులో కొన్నింటి గురించి తెలుసుకుందాం.

కొమురవెల్లి మల్లన్న

ఈ క్షేత్రం సిద్దిపేట జిల్లాలో ఉంది. ఇక్కడ శివరాత్రి రోజు వైభవంగా ఉత్సవాలు చేస్తారు. ఈ ఆలయంలోని మల్లికార్జునస్వామి విగ్రహాన్ని 'పుట్టమన్ను'తో చేశారు. అది కూడా 500 సంవత్సరాల క్రితం. అయినా నేటికీ చెక్కుచెదరలేదు. అంతేకాదు స్వామి విగ్రహంలో నాభి వద్ద 'పుట్టు లింగం' ఉందని భక్తులు చెప్తుంటారు. యాదవుల ఆడపడచు 'గొల్ల కేతమ్మ'ను, లింగ బలిజల ఆడపడచు 'బలిజ మేడమ్మ'ను మల్లన్నస్వామి పెళ్లి చేసుకున్నారు. అందుకే స్వామికి రెండు వైపులా.. గొల్ల కేతమ్మ, బలిజ మేడమ్మ విగ్రహాలు ప్రతిష్ఠించారు' అని భక్తులు చెప్తుంటారు. ఇక్కడ ఏటా సంక్రాంతితో మొదలయ్యే ఉత్సవాలు ఉగాది వరకూ సాగుతాయి. అందులో భాగంగా నిర్వహించే 'పట్నంవారం' ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు వస్తుంటారు. ఆలయంలో శివరాత్రి రోజు ప్రత్యేక పూజలు జరుగుతాయి. స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తుతారు.

కీసర గుట్ట

ఇది హైదరాబాదుకు ముప్పై కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ రామలింగేశ్వర స్వామి భవానీసమేతుడై కొలువుదీరాడు. ఈ క్షేత్రం గురించి ఒక కథ ప్రచారంలో ఉంది. 'శ్రీరాముడు, సీత, ఆంజనేయుడు పరవశించి పోయి శివలింగాన్ని ప్రతిష్ఠించాలి అనుకున్నారు. అందుకోసం శ్రీరాముడు వారణాసి నుంచి లింగాన్ని తీసుకురమ్మని ఆంజనేయుడికి చెప్పాడు. అయితే ఆంజనేయుడు సరైన లింగాన్ని ఎంచుకోలేక 101 శివ లింగాలను తీసుకొచ్చాడు. కానీ అప్పటికే ముహూర్తం మించిపోవడంతో స్వయంగా శివుడే ప్రత్యక్షమై లింగాన్ని రాముడికి ఇచ్చాడు. హనుమంతుడు వచ్చే సరికి లింగ ప్రతిష్ఠ పూర్తయింది. తాను తెచ్చిన లింగాలను ప్రతిష్ఠించలేదనే కోపంతో లింగాలన్నింటినీ విసిరివేశాడు ఆంజనేయుడు. దాంతో కీసర గుట్ట పరిసరాల్లో లింగాలు చెల్లాచెదురుగా పడిపోయాయి' అని చెప్తున్నారు భక్తులు. అందుకే ఇప్పటికీ ఈ ప్రాంతంలో చాలా శివ లింగాలు కనిపిస్తుంటాయి.

కాళేశ్వరం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉంది. దేశంలో ఎక్కడాలేని విధంగా ఒకే




పానవట్టంపై రెండు లింగాలు ఉండటం కాళేశ్వరాలయం ప్రత్యేకత. పురాణాల్లో కూడా ఈ క్షేత్ర ప్రస్తావన ఉంది. ఆలయంలో మొదట కాళేశ్వరుడిని(యముడు) పూజించి తర్వాత ముక్తేశ్వరుడిని (శివుడు) పూజిస్తే స్వర్గలోక ప్రాప్తి కలుగుతుందని భక్తుల నమ్మకం. 'ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులందరికీ స్వామి ముక్తిని ప్రసాదించడంతో అందరి పాపాలు తొలగిపోయి యముడికి పని లేకుండా పోయిందట. దాంతో యముడు శివుడితో మొరపెట్టుకుంటాడు. అప్పుడు శివుడు యముడిని కూడా లింగాకారంలో తన పక్కనే కొలువుదీరమని చెప్పాడు. లింగాకారంలో ఉన్నయముడిని పూజించకుండా వెళ్లేవాళ్లకు ముక్తి దొరకదు. అలాంటి వాళ్లను యముడు నరకానికి తీసుకుపోవచ్చని శివుడు చెప్పాడ'ని భక్తులు చెప్తుంటారు. మరో విశేషం ఏంటంటే.. ఇక్కడి లింగంలో రెండు రంధ్రాలుంటాయి. వీటిలో నీటిని పోస్తే ఆలయానికి దగ్గరలో ఉన్న గోదావరి, ప్రాణహిత సంగమంలో కలుస్తాయట.

వేములవాడ రాజన్న

తెలంగాణలో ఎంతో పేరుగాంచిన శైవక్షేత్రం. రాజన్నసిరిసిల్ల జిల్లాలో ఉంది. ఇక్కడ శివుడు శ్రీరాజరాజేశ్వరుడిగా కొలువుదీరాడు. 'వృత్రాసురుని చంపిన ఇంద్రుడుబ్రహ్మహత్యాదోషాన్నినివారించుకునేందుకు అనేక పుణ్యక్షేత్రాలను దర్శించాడు. అయినా ఆయనకు దోష నివారణ కాకపోవడంతో బృహస్పతి సూచనతో రాజేశ్వరక్షేత్రాన్ని దర్శించుకున్నాడు. దాంతో వెంటనే దోష నివారణ జరిగింద'ని భక్తులు చెప్తుంటారు. వేములవాడలో రాజరాజేశ్వరీ అమ్మవారి, కాశీ విశ్వేశ్వర, కోదండ రామ, ఉమా మహేశ్వర, బాలా త్రిపురసుందరీ దేవి, బాల రాజేశ్వర, విఠలేశ్వర, సోమేశ్వర, భీమేశ్వర, కనకదుర్గ, మహాలక్ష్మి ఆలయాలు, బద్ది పోచమ్మ ఆలయాలు కూడా ఉన్నాయి.

# స్కూల్స్ లో తెలుగు తప్పనిసరితెలంగాణా ప్రభుత్వం సంచలన నిర్ణయంఉత్తర్వులు




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 25

రోజు రోజుకి తెలుగు భాషను మాట్లాడేవాళ్లు తగ్గిపోతున్నారు. తెలుగు నేర్చుకోవాలని ఆసక్తి కూడా విద్యార్థులలో కనిపించడం లేదు. తెలుగు వాళ్ళుగా పుట్టిన ప్రతి ఒక్కరు తెలుగు మాట్లాడవలసిన అవసరం ఉన్నచోట తెలుగు రానట్టుగా ఇంగ్లీష్ మీడియం లో చదువుతున్న తీరు తెలుగు వాళ్ళ మనుగడను ప్రశ్నిస్తోంది.

తెలుగు భాష విషయంలో తెలంగాణా ప్రభుత్వం సంచలన నిర్ణయం

ప్రస్తుతం మన తెలుగు రాష్ట్రాలలోనే తెలుగు రానివాళ్ళు, తెలుగులో మాట్లాడలేని వాళ్ళు చాలా మంది ఉన్నారు. కనీసం బస్సు మీద రాసిన ఊరిపేరు కూడా చదవలేని దారుణమైన పరిస్థితిలో కొందరు ఉన్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం తాజాగా తెలుగు భాష విషయంలో ఒక సంచలన నిర్ణయం తీసుకుంది.

తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలలలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సి బి ఎస్ సి, ఐసిఎస్సి, ఐబి సహా ఇతర బోర్డు పాఠశాలలలో కూడా తెలుగును తప్పనిసరిగా బోధించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇక తొమ్మిదవ తరగతి వారికి 2025 2026 విద్యా సంవత్సరం నుంచి అమలు చేసేలా చూడాలని విద్యాశాఖకు సూచనలు కూడా చేసింది.

అమలుకు నిర్ణయం

పదో తరగతికి 2026 – 2027 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ఉత్తర్వులలో పేర్కొంది. ఈ మేరకు విద్యాశాఖకు మార్గదర్శకాలను జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం. ఇక ఈ నిర్ణయంతో తప్పనిసరిగా ప్రతి ఒక్కరు తెలుగు చదవాలని చెప్పడంతో తెలుగు భాషకు కొంత జవసత్వాలు వచ్చే అవకాశం ఉందని తెలుగు పండితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

ప్రభుత్వ నిర్ణయంతో ఉద్యోగ, ఉపాది అవకాశాలు పెరుగుతాయ్

అంతేకాదు తెలుగు భాషను చదువుకున్న వారికి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అన్ని పాఠశాలలలో తెలుగు సబ్జెక్టును తప్పనిసరిగా బోధించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం తెలుగు భాషకు పట్టం కట్టడమేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# తునికాకు సేకరణ చర్యలు చేపట్టాలి..

నివాస్ న్యూస్ ప్రతినిధి అశ్వారావుపేట : అటవీ ప్రాంతాల్లో తునికాకు సేకరణకు చర్యలు వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీపీఐ ఎంఎల్,మాస్ లైన ఆద్వర్యంలో ఆ పార్టీ నాయకులు డిమాండ్ చేసారు. ఈ మేరకు మంగళవారం తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్ కు,ఎఫ్ఆర్ఓ మురళి లకు నాయకులు గోకినపల్లి ప్రభాకర్ వినతి పత్రం అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ తునికాకు యూనిట్లను వేలం పాటలు నిర్వహించడం,లేదా ప్రభుత్వమే సేకరించడం గాని,తునికాకు సీజన్ ప్రారంభించాలని,తునికాకు మోడెం నరికించే పనులు విస్తృతంగా చేపట్టాలని అన్నారు.తద్వారా ఆదివాసీలకు,ఇతర పేదలకు ఉపాధి కల్పించాలని,50 ఆకుల కట్టకు ఐదు రూపాయలు ధర నిర్ణయించాలని,గత బోనస్ బకాయిలు వెంటనే చెల్లించాలని,బీమా సౌకర్యం కల్పించాలని,కల్లా ల్లో మంచినీరు,వైద్య సౌకర్యం కల్పించాలని,కల్లా ల్లో జరిగే పనులకు గతం మీద 25 శాతం అదనంగా రేట్లు పెంచాలని,ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఉపాధికి బీడీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని,దానికి అనుబంధంగా నిలువ గోదాములు నిర్మించాలని కోరారు.ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అశ్వారావుపేట మండల కార్యదర్శి వాసం బుచ్చి రాజులు పాల్గొన్నారు.

## బేబీ చాలా కాన్ఫిడెంట్ గా ఉందిగా..!



షార్ట్ ఫిలిమ్స్ యూట్యూబ్ సీరీస్ లు చేసి ప్రేక్షకులకు దగ్గరైన వైష్ణవి చైతన్య బేబీ సినిమాతో సిల్వర్ స్క్రీన్ పై తన సత్తా చాటింది. షార్ట్ ఫిలిమ్స్ యూట్యూబ్ సీరీస్ లు చేసి ప్రేక్షకులకు దగ్గరైన వైష్ణవి చైతన్య బేబీ సినిమాతో సిల్వర్ స్క్రీన్ పై తన సత్తా చాటింది. ఇంతకుముందు సినిమాల్లో చిన్నా చితకా పాత్రలు చేసిన ఈ అమ్మడు బేబీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. తెలుగు అమ్మాయి హీరోయిన్ గా తొలి సినిమాతో ఈ రేంజ్ సక్సెస్ అందుకోవడం మిగతా వారికి ఎంకరేజింగ్ గా ఉంటుందని అనిపించింది. ఐతే బేబీ తర్వాత వైష్ణవి కెరీర్ మాత్రం ఆశించిన విధంగా లేదని చెప్పొచ్చు. బేబీ హిట్ తో ఐదారు సినిమాల ఛాన్స్ లు వస్తాయని ఊహించగా ఆ రేంజ్ రాలేదు. మరోపక్క చేసిన లవ్ మీ సినిమా కూడా డిజాస్టర్ అయ్యింది. దాని వల్ల బేబీ వల్ల వచ్చిన క్రేజ్ కన్నా లవ్ మీ ఫ్లాప్ వల్ల వచ్చిన బ్యాడ్ టాక్ వైష్ణవి చైతన్య కెరీర్ మీద పడింది. ఐతే ప్రస్తుతం అమ్మడు సిద్ధు జొన్నలగడ్డతో జాక్ సినిమా చేస్తుంది. ఈ సినిమా విషయంలో అమ్మడు చాలా కాన్ఫిడెంట్ గా ఉంది. జాక్ సినిమా టీజర్ తోనే సినిమా ఎలా ఉంటుందో శాంపిల్ చూపించారు. ఐతే లవ్ మీ ఇచ్చిన షాక్ వల్ల బేబీ వైష్ణవి కెరీర్ ఇప్పుడు సిద్ధు జాక్ మీద ఆధారపడి ఉంది. ఆ సినిమా సక్సెస్ అయితేనే అమ్మడికి మరిన్ని ఛాన్స్ లు వస్తాయి. ఒకవేళ అది తేడా కొడితే మాత్రం కెరీర్ రిస్క్ లో పడినట్టే అవుతుంది. ఐతే వైష్ణవి చైతన్య మాత్రం జాక్ సినిమా మీద చాలా నమ్మకంగా ఉంది. టిల్లు స్క్వేర్ తో సూపర్ హిట్ సెన్సేషన్ అనిపించుకున్న సిద్ధు నుంచి నెక్స్ట్ వస్తున్న సినిమా జాక్ కాబట్టి ఆ సినిమాను కూడా టిల్లు ఫ్యాన్స్ ఎంజాయ్ చేసేలానే తెరకెక్కిస్తున్నారని తెలుస్తుంది బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ జాక్ సినిమా ఈ సమ్మర్ కి రిలీజ్ అవుతుంది. భాస్కర్ సినిమా అంటే మినిమం గ్యారెంటీ అన్నట్టుగా ఉంటుంది. మరి జాక్ తో వైష్ణవి కోరుకుంటున్న హిట్ దక్కుతుందా లేదా అన్నది చూడాలి. బేబీతో వచ్చిన క్రేజ్ తో ఎలాంటి సినిమా పడితే అలాంటి సినిమా ఓకే చేయకుండా బేబీ వైష్ణవి ఆచి తూచి అడుగులు వేస్తుంది. ఐతే అమ్మడి కెరీర్ లో మరో హిట్ పడితేనే కానీ వరుస అవకాశాలు వస్తాయని చెప్పొచ్చు.

## ఆ రేంజ్ కి వెళ్లడానికి చౌదరి బ్యూటీకి ఛాన్సుందా!


సౌత్ నుంచి నార్త్ కి వెళ్లి ఈరేంజ్ లో సక్సెస్ అయింది ఐశ్వర్యారాయ్, దీపికా పదుకొణె తర్వాత రష్మికనే అనడంలో ఎలాంటి సందేహం లేదు. సాయి పల్లవి, రష్మికా మందన్నా సినిమా ఇండస్ట్రీలో ఎంత పెద్ద సక్సెస్ అయ్యారు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. వాళ్లకొచ్చిన పేరు, తీసుకుంటోన్న పారితోషికం, చేస్తోన్న సినిమాలు చూస్తే కెరీర్ పరంగా వాళ్ళు ఏస్థాయిలో ఉన్నారన్నది అంచనావేయొచ్చు. టాలీవుడ్ సహా బాలీవుడ్ లోనూ గొప్ప చిత్రాల్లో నటిస్తున్నారు. సౌత్ నుంచి నార్త్ కి వెళ్లి ఈ రేంజ్ లో సక్సెస్ అయింది ఐశ్వర్యారాయ్, దీపికా పదుకొణే తర్వాత రష్మికనే అనడంలో ఎలాంటి సందేహం లేదు. రిలీజ్ తర్వాత సాయి పల్లవి కూడా వాళ్ల సరసన చేరుతుందనే అంచనాలు బలంగా ఉన్నాయి. మరి రష్మిక, సాయిపల్లవి సరసన మీనాక్షి చౌదరి కూడా చేరుతుందా? అంటే అవుననే టాక్ వినిపిస్తుంది. మీనాక్షిలో ప్రతిభని త్రివిక్రమ్ తొలి సినిమా రిలీజ్ కి ముందే కేవలం ప్రోమోస్ చేసే డిసైడ్ చేసేసాడు. తనకి ఇండస్ట్రీలో మంచి భవిష్యత్ ఉంటుందని. ఆయన అన్నట్లే మీనాక్షి టాలీవుడ్ లో సక్సెస్ అయింది. అగ్ర హీరోల చిత్రాల్లో అవకాశాలు అందుకుంటుంది. ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం' విజయంతో ఏకంగా 300 కోట్ల వసూళ్ల చిత్రంలోనూ భాగమైంది. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి నటిస్తోన్న 'విశ్వంభర'లో కీలక పాత్ర పోషిస్తుంది. హీరోయిన్ ఛాన్స్ కాదు గానీ...అంతకు మించిన బలమైన పాత్రలో మెప్పిస్తుందని టీమ్ చెబుతుంది. సినిమాల సంగతి పక్కన బెడితే? మీనాక్షి చౌదరి కూడా సాయి పల్లవి తరహాలో గ్లామర్ క్వీన్ కాదు. ఎంతో డీసెంట్ డ్రెస్సింగ్ సెన్స్ తో అలరిస్తుంది. ఆన్ స్క్రీన్ పైనా గ్లామర్ పాత్రలకు మరీ అంత ఛాన్స్ ఇవ్వలేదు.



స్కిన్ షో వరకూ పరిమితం. అంతకు మించి బోర్డర్ దాటుతున్నట్లు కనిపించలేదు. నటిగా సక్సెస్ అవ్వాలంటే తెరపై అందంగా మాత్రమే కనిపించాల్సిన పనిలేదని...ఎంచుకునే పాత్రలు...నటన మాత్రమే గొప్ప స్థానంలో నిలబెడతాయి? అన్న వ్యాఖ్యలతోనూ మీనాక్షి లో కమిట్ మెంట్ ప్రశంసించ దగ్గది. నటిగా తనకంటూ కొన్ని పరిమితులు విధించుకునే కొనసాగుతున్నాని తెలిపింది. మరి ఇవన్నీ మీనాక్షిని స్టార్ భామల సరసన కూర్చబెడతాయా? లేదా? అన్నది చూడాలి.

## బాబాయ్ తర్వాత అబ్బాయితో.. దబిడి దిబిడి!

ముఖ్యమైన లేడీ పోలీస్ పాత్రలో ఊర్వశి రౌతేలా నటించారు. ముగ్గురిలోకి ఊర్వశి రౌతేలా పాత్ర ఎక్కువగా ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. నందమూరి బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో రూపొందిన 'డాకు మహారాజ్' సినిమా గత నెలలో సంక్రాంతి కానుకగా ప్రేక్షకలు ముందుకు వచ్చింది. డాకు మహారాజ్‌లో మొత్తం ముగ్గురు హీరోయిన్స్ నటించారు. బాలకృష్ణ భార్య పాత్రలో ప్రగ్యా జైస్వాల్ నటించగా, విలన్ భార్య పాత్రలో శ్రద్ధా శ్రీనాథ్ నటించారు. ముఖ్యమైన లేడీ పోలీస్ పాత్రలో ఊర్వశి రౌతేలా నటించారు. ముగ్గురిలోకి ఊర్వశి రౌతేలా పాత్ర ఎక్కువగా ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. అంతే కాకుండా ఆమెతో బాలకృష్ణకు ఉన్న దబిడి దిబిడి సాంగ్ ఓ రేంజ్‌లో కుమ్మేసింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించిన డాకు మహారాజ్



సినిమా ఊర్వశి రౌతేలాకు మంచి పాత్రలను తెచ్చి పెడుతుంది. బాలీవుడ్‌లో ఇప్పటికే రెండు మూడు సినిమాలకు కమిట్ అయిందనే వార్తలు వస్తున్నాయి. తాజాగా ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాలో ఊర్వశి రౌతేలా నటిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఈ సినిమాలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది.

కనుక ఊర్వశి రౌతేలా కీలక పాత్రలో కనిపించడంతో పాటు ఒక ఐటెం సాంగ్‌లోనూ కనిపించే అవకాశాలు ఉన్నాయి.

# నివాస్ న్యూస్ సినిమా

## మాస్ కా దాస్ తో డ్రాగన్ బ్యూటీ..?



రీసెంట్ గా రిలీజైన ప్రదీప్ రంగనాథన్ డ్రాగన్ అదే తెలుగులో రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమాలో నటించిన కయదు లోహార్ కి తెలుగు ఆడియన్స్ ఫిదా అయ్యారు. రీసెంట్ గా రిలీజైన ప్రదీప్ రంగనాథన్ డ్రాగన్ అదే తెలుగులో రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమాలో నటించిన కయదు లోహార్ కి తెలుగు ఆడియన్స్ ఫిదా అయ్యారు. సినిమా సక్సెస్ లో కథ కథనం ఎంత ఇంపార్టెంటో నటీనటులు కూడా అంతే ప్రాముఖ్యత వహిస్తారు. ఈ క్రమంలో డ్రాగన్ సినిమాలో అనుపమ పరమేశ్వరన్ ఒక హీరోయిన్ గా నటించగా సెకండ్ హాఫ్ లో కయదు లోహార్ ఎంట్రీ అదిరిపోతుంది. యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా వచ్చిన డ్రాగన్ సినిమాలో కయదు ఆడియన్స్ హృదయాలను కొల్లగొట్టింది. సినిమాలో అమ్మడి లుక్స్, యాక్టింగ్ అంతా పర్ఫెక్ట్ గా అనిపించింది. అమ్మడి ఫీచర్స్ చూసిన ఎవరైనా సరే స్టార్ మెటీరియల్ అనేస్తున్నారు. ఐతే కయదు లోహార్ తొలి సినిమా డ్రాగన్ అనుకుంటున్నారు కానీ అమ్మడు ఆల్రెడీ నాలుగేళ్ల నుంచి సినిమాలు చేస్తుంది. 2021 లో కన్నడలో ముగిల్పేటే సినిమాలో నటించిన అమ్మడు 2022 లో శ్రీ విష్ణుతో అల్లూరి సినిమాలో కూడా నటించింది. ఐతే ఆ సినిమా సరిగా ఆడకపోవడం వల్ల అమ్మడిని ఎవరు పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు డబ్బింగ్ సినిమా డ్రాగన్ తో అమ్మడు సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. తెలుగు యూత్ ఆడియన్స్ అయితే కయదు ఫ్యాన్స్ గా మారిపోయారు. పర్ఫెక్ట్ బాడీ షేప్ తో కుర్రాళ్లకు పిచ్చెక్కించేలా ఉంది ఈ అమ్మడు. గ్లామర్ తో పాటు యాక్టింగ్ లో కూడా టాలెంట్ చూపిస్తున్న ఈ చిన్నది ఇప్పుడు తెలుగులో లక్కీ ఛాన్స్ అందుకుంది. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ అనుదీప్ కెవి కాంబినేషన్ లో ఫంకీ సినిమా వస్తు ఈ సినిమాలో హీరోయిన్ గా మొన్నటిదాకా ఆషిక రంగనాథ్, కృతి శెట్టిల పేర్లు వినపడ్డాయి.